www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 9 ఫిబ్రవరి 2023



11న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-నిడదవోలు

సుప్రీంకోర్ట్, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 11న శనివారం జరిగే జాతీయ లోక్ అదాలతో పరిష్కారం పొందదగిన కేసులన్నీ పరిష్కరించుకోవాలని నిడదవోలు జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఎ.కృష్ణప్రసాద్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కం మెజిస్ట్రేట్ పి.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులన్నీ రాజీ చేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసులు వినియోగించుకుని అత్యధిక కేసుల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.అర్జునుడు పాల్గొన్నారు.

వణికిస్తున్న చలిపులి

- సంక్రాంత్రి దాటినా తప్పని చలి
- పొగ మంచుతో అవస్థలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సంక్రాంతి పండుగ దాటినా జిల్లాను చలి వణికిస్తోంది. రోజురోజుకూ తీవ్రత పెరగడంతో ప్రజలు వణికిపోతున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 21 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు 19 డిగ్రీల సెల్సియస్ మధ్యలో నమోదవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో తీవ్రత అధికంగా ఉంది. దీనికితోడు పొగమంచు కూడా ఉండటంతో తెల్లవారుజామునే ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే సంకోచిస్తున్నారు. రోడ్డు కనబడక వాహనదారులూ అవస్థలు పడుతున్నారు. సాయంత్రం 7 గంటల నుంచే చలి ఎక్కువై మరుసటి రోజు ఉదయం 9 గంటల వరకు కూడా ఆ ప్రభావం తప్పడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోజువారీ పొలం పనులకు గిరిజనులు ఇంటి నుంచి బయటికి వెళ్లేందుకు సంశయిస్తున్నారు. మరోవైపు వృద్ధులు చిన్నారులకు సీజనల్ వ్యాధులు చుట్టుముడుతున్నాయి. దాంతో ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.

శ్వాసకోస వ్యాధిగ్రస్తుల అవస్థలు

చలి నుంచి విముక్తి పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతుండటంతో ఆస్తమా, నెమ్ము, జలుబు, దగ్గు, శ్వాసకోశ వ్యాధులతోపాటు జ్వరాలబారిన పడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు. చిన్నపిల్లలు నుంచి వద్ధుల వరకు రోగాల బారిన పడుతున్నారు. దీంతో చలి ముగిసే వరకు ప్రజలంతా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఉన్ని దుస్తులు ధరించడంతో పాటు మంకీ టోపీ, స్వెటర్లు శరీరం పూర్తిగా కప్పేలా దుస్తులు, కాళ్లకు సాక్సులు వేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వేడి చేసి చల్లార్చిన, గోరువెచ్చని నీరు తాగాలని చెబుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో రాత్రిపూట ఎసిలకు బదులు, హీటర్లు వినియోగిస్తున్నారు. దీంతో హీటర్ల వాడకం అధికమైంది. వేడినీటి కోసమూ హీటర్ల వాడకమూ ఎక్కువగా ఉంటోంది.

వృద్ధులు, చిన్నారులపై తీవ్ర ప్రభావం

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే 98.6 డిగ్రీల ఫారన్‌హీట్ అవసరం. 96కు పడిపోయినా 102కి పెరిగినా శరీరం తట్టుకునే పరిస్థితి లేదు. వద్ధులు, చిన్నారులపై ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. చలి తీవ్రత కారణంగా రక్తం వెచ్చదనంగా మారి శరీరం చెమటలు పట్టడం జరుగుతుంది. పాల్సీఫారం, ఇన్‌ఫ్లూమెంజా వైరస్‌ల సంఖ్య పెరి గి బాధితులపై దాడి చేస్తాయి. దీనివల్ల న్యూమోనియా సోకి ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శరీరంలోని చేతివేళ్లు, కాలివేళ్లు, చెవులు కొసలు వంటి బాగాలకు రక్తప్రసరణ ఆగి చర్మవ్యాధులకు దారి తీస్తుంది. ఫంగస్ సమస్య తలెత్తి, రోగ నిరోధక శక్తి సన్నగిల్లుతుంది. డస్ట్ ఎలర్జీ, లంగ్ ఎలర్జీ వస్తుంది. అల్ప ఉష్ణోగ్రతలు కారణగా 60 ఏళ్లపైబడ్డ వద్ధులకు, ఐదేళ్లలోపు చిన్నారులకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.

చిన్నారులు వద్ధుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చిన్నారులను చలిలో బయటకు తీసుకురాకూడదు. అత్యవసరంగా బయటకు తీసుకెళ్లాలంటే తలకు, శరీరానికి నూలు వస్త్రాలు తొడగాలి. ఎంతకీ తగ్గని జలుబు, జ్వరం ఉంటే వెంటనే చిన్నపిల్లల వైద్యుని కలవాలి. అల్ప ఉష్ణోగ్రతలు, పొగ మంచుకు చిన్నారులను దూరంగా ఉంచాలి. వద్ధుల్లో మధుమేహం, గుండె, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి వాతావరణంలో ఉదయం పూట నడక మంచిది కాదు. శరీరాన్ని పూర్తిగా కప్పేలా దుస్తులు వేసుకోవాలి. త్వరగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవాలి. జలుబు, దగ్గు, రెండు రోజులైనా తగ్గకపోతే వెంటనే వైద్యుని సంప్రదించాలి. నీళ్ల ఎక్కువగా తాగాలి. ఫ్రిజ్‌లో ఆహార పదార్థాలు, నీళ్లు తాగరాదు వేజ్‌లిన్, పెట్రోలియం జెల్లీ ఉపయోగించాలి. ఆస్తమా వచ్చే అవకాశం ఉంటే ముందుగా మందులు వేసుకోవాలి.



తెల్లవారుజామున రహదారిపై మంచు

జగనన్న కాలనీల్లో సదుపాయాల కల్పన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. బుధవారం కోరుకొండ మండలం కాపవరం, బూరుగుపూడి పరిధిలో 25 వేల మంది లబ్ధిదారుల కోసం ఇళ్ల స్థలాలు పంపిణీకి గుర్తించిన 586 ఎకరాల భూమిని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క పేద వానికీ సొంతింటి కల సాకారం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇప్పటికే నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా స్థలాలు ఇస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సొంతింటి కల సాకారం ధ్యేయంగా దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బూరుగుపూడి, కాపవరంలో గుర్తించిన ప్లాట్స్‌ను రాజమహేంద్రవరం అర్బన్, రూరల్, కోరుకొండ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్ననట్టు వెల్లడించారు. లే అవుట్‌ల అభివద్ధి, స్థలాల కేటాయింపులు తదితర అంశాలపై మండల స్థాయి అధికారులు, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కాలనీకి చెందిన రహదారి, తాగునీటి వ్యవస్థ, మెరక పనులను క్షేత్ర స్థాయిలో అధికారులు సమన్వయంతో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తొలుత జగనన్న కాలనీ కోసం ప్రతిపాదించిన ప్రాంతానికి సచివాలయ కార్యదర్శి స్కూటర్‌పై కలెక్టర్ మాధవీలత, మోటార్ సైకిల్‌పై జాయింట్ కలెక్టర్ దినేష్ కుమార్ చేరుకున్నారు. ఇళ్ల స్థలాల లే అవుట్ మ్యాప్ పాయింటింగ్, రహదారి మార్గాల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన గురించి మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్‌పై జెసితో కలిసి కలెక్టర్ సమీక్షించారు. లే అవుట్ లెవలింగ్ పనులు, ఈ మార్గంలో రహదారి పనులు చేపట్టడం ద్వారా ఇంటి నిర్మాణం కోసం తరలించే సామగ్రి సరఫరా చేయడం సులభం అవుతుందనే దిశలో దశల వారీగా చేపట్టే ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, తహశీల్దారు పి.పాపారావు, ఇరిగేషన్ ఎఇ శివప్రసాద్ పాల్గొన్నారు.



కాలనీ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ కె.మాధవీలత

చంద్రబాబు ఆత్మవిమర్శ చేసుకోవాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

చంద్రబాబు తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మైనారిటీలను వంచించిన తీరుపై ఆత్మ విమర్శ చేసుకోవాలని జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మహ్మద్ ఆరిఫ్ విమర్శించారు. స్థానిక బిలాల్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నగర అధికార ప్రతినిధి హబీబుల్లా ఖాన్, ఇతర నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. విజయవాడలో ఒక సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు సిఎం వైఎస్.జగన్, వైసిపి ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హామీలను అమలు చేయమన్న అమాయక ముస్లిం యువకులపై దేశద్రోహం కేసులు పెట్టారన్నారు. గుంటూరులో మైనారిటీ బాలికపై అత్యాచారాన్ని నిరసిస్తూ న్యాయం చేయమని రోడ్డెక్కిన ముస్లిములపై హత్యాయత్నం కేసు నమోదు చేయడాన్ని ముస్లిం సమాజం ఎన్నటికీ మరువదన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డులో తన డైరెక్టర్ల ద్వారా కోర్టు కేసులు వేయించి బోర్డు ఏర్పాటుకాకుండా కుట్రలు చేయడమే కాక ఆధారం లేని ఆరోపణలు చేస్తున్నారని, చెప్పారు. బాబు 14 ఏళ్ళ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వక్ఫ్ బోర్డులో జరిగిన అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమాఅని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో హబీబుల్లా ఖాన్, షేక్ నిజాం, షేక్ చానా, ఆరిఫుల్లా ఖాన్, సయ్యద్ మదిని, గౌస్ రఫీ, సయ్యద్ అస్లాం, జఫ్రూల్లాఖాన్, న్యామతుల్లా ఖురేషీ, సయ్యద్ అల్తాఫ్, అసదుల్ల కురేషి, నజీబుల్లా ఖురేషి, ఇనాముల్లా ఖురేషి, ఆఫ్ఘాన్ ఖురేషి, ఖలీల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆరిఫ్

ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలివ్వాలి

ప్రజాశక్తి-గోపాలపురం

ఉద్యోగుల జీతాలు ఒకటో తేదీన వచ్చే విధంగా చట్టం అమలు చేయాలని ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జోడాల వెంకటేశ్వరరావు కోరారు. 8వ తేదీ వచ్చినప్పటికీ ఇంకా 20 శాఖల్లో జీతాలు రాక ఇఎంఐలు కట్టలేక, అద్దెలు, పిల్లల ఫీజులు, సామాన్య ఖర్చులు చెల్లించుకోలేని పరిస్థితి ఉద్యోగులకు ఏర్పడిందనిన్నారు. ఇప్పటికే ప్రతినెలా 5వ తేదీకి వచ్చే జీతం ఈ నెల ఇంకా రాకపోవడం వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగుల బ్యాంకుల్లో చెక్‌లు బౌన్స్ అవ్వడం వల్ల బ్యాంకులకు అప్పుల పాలవుతున్నారని చెప్పారు. దీనిపై సత్వర చర్యలు చేపట్టాలని, జీతాలు 1వ తేదీనే ఇచ్చేలా చట్టం అమలు చేయాలన్నారు. ఇప్పటికీ యాప్‌ల కష్టాలు, హాజరు కష్టాలు, అన్నీ ఒకేసారి ఉపాధ్యాయ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. తక్షణమే అన్ని సమస్యలను పరిష్కరించాలి అని జోడాల కోరారు.

కెవిపిఎస్ డైరీల ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన వార్షిక డైరీనీ బుధవారం కొవ్వూరు ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు మాట్లాడుతూ దేశంలో కులరహిత సమాజం కోసం పాటుపడిన మహనీయులు జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్, గుర్రం జాషువా, పుచ్చలపల్లి సుందరయ్య చిత్రాలతో డైరీ ఆవిష్కరణ స్ఫూర్తిదాయకం అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జువ్వల రాంబాబు మాట్లాడుతూ ప్రతినెల సివిల్ రైట్స్ డే దళిత పేటల్లో జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకుడు పెనుమాక జయరాజు, బొంతా శ్యామ్, రవి ప్రకాష్, దళిత సంఘాల నాయకులు శాకా పుల్లారావు, గాడి ఆదినారాయణ, కొడమంచిలి సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు, తాళ్లపూడి తహశీల్దారు టి.రాధిక పాల్గొన్నారు.



డైరీలను ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఒ మల్లిబాబు

మితిమీరిన ఆహారం హానికరం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మితిమీరిన ఆహారం అన్ని అనారోగ్య సమస్యలకు మూల కారణమని సంత్ సదానందగిరి తెలిపారు. 24వ అఖిలభారత సాయి మాస్టర్ సమ్మేళనంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రతిరోజూ నిర్ణీత సమయానికి ఆహారం భుజించాలన్నారు. నాలుక రుచులు కోరుతుంది కనుక నాలుకను జయించాలన్నారు. సాత్వికమైన నియమబంధమైన ఆహారం భుజించడం, జీర్ణ వ్యవస్థకు హానిచేసే మసాలా పదార్థాలను త్యజించడం వల్ల తాను 105 సంవత్సరాలైనా ఆరోగ్యకరంగా ఉన్నానని చెప్పారు.



రిమోట్ డ్రోన్‌ను ప్రారంభిస్తున్న సిబ్బంది

సూర్యారావుపాలెంలో భూముల సర్వే

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రైతులు తమ భూమికి సంబంధించిన కచ్చితమైన డిజిటల్ రికార్డులను పొందే అవకాశం డ్రోన్ రీ సర్వే ద్వారా కలుగుతుందని సూర్యారావుపాలెం సర్పంచ్ మెండే లలిత కుమారి అన్నారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన డ్రోన్ సర్వే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులకు రైతులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నందిన శ్రీనివాస్ రావు, ఎంపిటిసి పెదపోలు వెంకటలక్ష్మి, మండల సర్వేయర్ వి.నాగేంద్ర బాబు, రీ సర్వే డిటి ఎన్.జయలక్ష్మి, విఆర్‌ఒ సిహెచ్.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వై.బాలకృష్ణ, గ్రామ సర్వేయర్ మణికుమార్, సర్వే ఆఫ్ ఇండియా టీమ్ ఇన్‌ఛార్జి జివిఎం.నాయుడు గ్రామ రైతులు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కుందుల

సూర్యనారాయణ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని ఉండ్రాజవరం గ్రామానికి చెందిన అక్కిన సూర్యనారాయణ ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని టిడిపి నాయకుడు కుందుల వీర వెంకట సత్యనారాయణ బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునిపై ఎంఇఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి-చాగల్లు

విద్యార్థిని ఉపాధ్యాయుడు కర్రతో చితకబాదిన సంఘటనపై తల్లిదండ్రులు ఎంఇఒకు ఫిర్యాదు చేశారు. చాగల్లు మండల పరిషత్ పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థి డి.భువనచంద్రను ఉపాధ్యాయుడు కర్రతో గట్టిగా కొట్టినట్టు తల్లిదండ్రులు ఎంఇఒకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు ఎంఇఒ తెలిపారు.

కానూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-పెరవలి

కానూరు అగ్రహారంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో బుధవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కొందరికి ఒకచేత్తో ఇస్తూ మరో చేత్తో అందరి వద్దా పన్నుల రూపంలో 10 రెట్లు అధికంగా దోచుకుంటోందని ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వంలో కానూరు అగ్రహారం గ్రామ ప్రజల కోరిక మేరకు రూ.15 లక్షలతో కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసి స్లాబు వరకు నిర్మిస్తే ఇప్పటి ప్రభుత్వం దాన్ని పూర్తి చేయకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. జగనన్న ఇళ్ల పట్టాలలకు గ్రామంలో 120 మందిని గుర్తించినా ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. దీన్ని బట్టి ఆలోచిస్తే నూటికి పదిమందికి ప్రభుత్వ పథకాలు ఇచ్చి మిగిలిన 90 శాతం ప్రజలను మోసం చేయడమే జగన్ ప్రభుత్వ ఉద్దేశం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దాసం బాపన్నాయుడు, భూపతిరాజు రవివర్మ, అతికాల రామకృష్ణమ్మ, బొడ్డు రామాంజనేయులు, వాకలపూడి వీర్రాజు, అబ్బిశెట్టి సత్తిరాజు, మంగం రామారావు, హనుమంతు సుబ్రహ్మణ్యం, ముళ్లపూడి రాజేంద్రప్రసాద్, కొమ్మిశెట్టి వెంకట కృష్ణారావు, శిరిగినీడి శేషగిరిరావు, హరిదాసు చిన్నా, బీర సామ్యేల్‌రాజు, పిల్లి గోపన్న పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న బూరుగుపల్లి శేషారావు

భవిత కేంద్రంలో డిఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

చదువులో వికలాంగులు చూపిస్తున్న ఆసక్తిని, సాధిస్తున్న విజయాలను ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు సంబంధిత ఉపాధ్యాయులు తరచూ తెలియజేయాలని డిఇఒ అబ్రహాం సూచించారు. మండలంలోని వేగేశ్వరపురం జెబి పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. భవిత కేంద్రం నిర్వహణపై సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కేంద్రాలకు విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. కేంద్రం నిర్వాహకురాలు బలగం విశాలాక్షికి సూచించారు. వికలాంగ చిన్నారుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం భవిత కేంద్రాలను నిర్వహిస్తోందని చెప్పారు. ఆయన వెంట ఎంఇఒ వివేకానంద, విద్యాశాఖ అధికారులు ఉన్నారు.



తనిఖీ చేస్తున్న డిఇఒ అబ్రహాం



మండులతో కుష్టు నివారణ కార్యక్రమంలో: పండ్లు రొట్టెలు అందిస్తున్న అధికారి

మందులతో కుష్టు నివారణ

ప్రజాశక్తి-గోపాలపురం


కుష్టి వ్యాధి పట్ల అధైర్య పడవద్దని మందులు వాడి నివారించుకోవచ్చని జిల్లా కుష్టు నివారణ వైద్యాధికారి ఎస్.వసుంధర తెలిపారు. బుధవారం మండలంలోని సాగిపాడు లెప్రసీ కాలనీలో కుష్టు నివారణ వారోత్సవాల్లో స్పర్శ కార్యక్రమంలో భాగంగా కేంద్రాన్ని ఆమె సందర్శించి రోగులకు అందుతున్న వైద్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. కొత్తగా కేసులు నమోదైతే వైద్యాధికారి దృష్టికి తీసుకుని వెళ్లి మందులు సరఫరా చేసి వైద్య సేవలు అందించాలన్నారు. మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకుని వీరికి వైద్యం అందించాలన్నారు. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతను పాటించి రోగం నుంచి విముక్తి పొందాలన్నారు. అనంతరం హెల్త్ సూపర్ వైజర్ టిఎ.సత్యప్రసాద్ సమకూర్చిన పండ్లు, రొట్టెలు, దుప్పట్లు రోగులకు అంద జేశారు. అనంతరం హుకుంపేట పిహెచ్‌సిని సందర్శించి రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.శ్రీనివాస్, డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీర్రాజు, సిహెచ్‌ఒ ఎస్.రూతమ్మ, హెచ్‌ఎస్ త్రిమూర్తులు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వికలాంగురాలికి పెన్షన్ అందజేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక 21వ డివిజన్‌లో ఉల్లితోటకు చెందిన వికలాంగురాలు కిలారి మమతకు టిడిపి నాయకులు బుధవారం రూ.3000 పింఛను అందించారు. ప్రభుత్వం ఆమె పెన్షన్ రద్దు చేయడంతో ప్రతి నెలా తాము పింఛను అందచేస్తామని టిడిపి సీనియర్ నాయకులు నల్లం శ్రీను ఇచ్చిన హామీ మేరకు ఆమెకు పింఛను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లం శ్రీను మాట్లాడుతూ పెన్షన్ పొందేందుకు మమత అర్హత కళ్ల ముందే కనిపిస్తున్నా రద్దు చేయడం అన్యాయమన్నారు. టిడిపి హయాంలో వైకల్యమే అర్హతగా తీసుకుని అందరికీ పెన్షన్ అందించే వారమని గుర్తు చేశారు. మమతకు రద్దు చేసిన పెన్షన్‌ను వెంటనే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సప్పా వెంకట రమణ, కొమ్మ శ్రీనివాస్, వెలమ దుర్గా ప్రసాద్, నిమ్మలపూడి గోవింద్, కొమ్మ రమేష్, గోవిందవర్జుల శ్రీనివాస్, సలాది ఆనంద్, మజ్జి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



చిన్నప్పుడు స్కూల్లో కూడా నేనిన్ని మొట్టికాయలు తిన్లేదు సార్..!!



స్నానవాటికను ప్రారంభిస్తున్న రాజబాబు, సర్పంచ్ గంగారాణి

దాతల సహకారంతో స్నానవాటిక

ప్రజాశక్తి-గోపాలపురం

గ్రామంలో దినకర్మలు చేయడానికి స్నాన వాటిక శంకరపు బ్రదర్స్ సౌజన్యంతో ఏర్పాటు చేయడం అభినందనీయమని హోతా రాజబాబు, గ్రామ సర్పంచ్ దాకే గంగారాణి అభినందించారు. బుధవారం మండలంలోని గంగోలు గ్రామపంచాయతీ శివారు హుకుంపేటలో శంకరపు వెంకటరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు రామకృష్ణారావు, సుబ్రమణ్యం రూ.60 వేల వ్యయంతో దినకర్మలు చేయడానికి రజక సంఘం చెరువు వద్ద స్నాన వాటిక నిర్మించారు. ఈ సందర్భంగా రాజబాబు, సర్పంచ్ గంగారాణి మాట్లాడుతూ గ్రామాభివద్ధికి, అవసరాలు తీర్చేందుకు దాతలు ముందుకు రావడంపై వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హోతా భద్రయ్య, గంగోలు గ్రామ ఉప సర్పంచ్ శేషారావు, రజక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బిక్కవోలు నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులు శంకరపు దుర్గారావు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ పోతే 'చాట్ బాట్'లో ఫిర్యాదు

ప్రజాశక్తి- ధవలేశ్వరం

సెల్‌ఫోన్ పోతే పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే కేవలం వాట్సాప్ మెసేజ్‌తో సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. 'చాట్ బాట్' సేవలతో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి సేవలు మరింత సులువుగా మార్చామన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు 9493206459కు వాట్సాప్‌లో హాయ్ లేదా హెల్ప్ అని ఒక మెసేజ్ పంపాలి. వెంటనే వెల్కమ్ టు తూర్పు గోదావరి జిల్లా పోలీస్ పేరున ఒక లింక్, హాయ్ లేదా హెల్ప్ అని పంపిన మొబైల్‌కు వస్తుందన్నారు. ఆ లింకులో గూగుల్ ఫారం ఓపెన్ అవుతుందని, చాట్ బాట్ యాప్ ఓపెన్ చేసిన తర్వాత కొన్ని వివరాలను పూరించాల్సి ఉంటుదన్నారు. వెంటనే ఫిర్యాదు నమోదవుతుంని, ఆ వివరాల ఆధారంగా ఫోన్‌ను గుర్తించి, దొరికిన తరువాత బాధితులకు ఇస్తామన్నారు. 'చాట్ బాట్' సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

సచివాలయంలో స్పందన

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని కొత్తపల్లి గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్.చిన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి అర్జీలను స్వీకరించారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తామని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



కేసు వివరాలు తెలుపుతున్న సిఐ దుర్గాప్రసాద్

మానసిక వికలాంగురాలిపై లైంగిక దాడి కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెంలో 32 ఏళ్ల మానసిక వికలాంగురాలిపై లైంగిక దాడికి పాల్పడి గర్భవతిని చేసిన కేసులో బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన నిందితుడు నక్కిరెడ్డి అప్పన్న (56)ను అరెస్టు చేసినట్లు సిఐ కె.దుర్గాప్రసాద్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం రాత్రి సామర్లకోట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిందితుని ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. వికలాంగ యువతి కుటుంబం అద్దెకు వుంటున్న ఇంట్లోనే పక్కన అద్దెకు ఉంటున్న నిందితుడు అప్పన్న ఈ లైంగిక దాడికి పాల్పడ్డాడని, తమ కుమార్తె అయిదు నెలల గర్భవతి అని తేలడంతో బాధితురాలి తల్లి పోలీసులను ఆశ్రయించారని తెలిపారు. బుధవారం సాయంత్రం వేట్లపాలెం చెరువు గట్టు వద్ద నిందితుడు అప్పన్నను అరెస్టుచేసినట్లు సిఐ తెలిపారు. అప్పన్న వివాహం అయ్యి భార్య చనిపోగా, ఇద్దరు సంతానంలో కుమార్తెకు పెళ్ళి చెయ్యగా, కొడుకు ఎక్కడ పనిచేసుకుంటున్నాడని, భార్య చనిపోవడంతో అప్పన్న ఒక్కడే వేట్లపాలెంలో నివాసం ఉంటున్నట్లు చెప్పారు. ఈ కేసు రిమాండు నిమిత్తం అప్పన్నను శుక్రవారం ఉదయం కాకినాడ స్పెషల్ మొబైల్ కోర్టుకు తరలిస్తున్నారు. సమావేశంలో ఎస్ఐ బి సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

తుపాకీతో ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

పక్షుల వేటకే తుపాకీతో వెళుతున్న ఇద్దరు వ్యక్తులను కొత్తపల్లి పోలీసులు అదుపులో తీసుకున్నారు. పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి చెందిన సికోలు దుర్గాప్రసాద్, పీతల గణేష్ ద్విచక్ర వాహనంపై పక్షుల వేటకే తుపాకీతో బీచ్ రోడ్డు మీదుగా వెళుతుండగా వాహనాలు తనిఖీల్లో భాగంగా పోలీసులు ద్విచక్ర వాహనం, తుపాకీ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామలింగేశ్వర తెలిపారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం లంకలూరులో బుధవారం యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. బూలా గౌతమ్ (20) దురలవాట్లకు బానిసవడంతో తల్లి మందలించింది. దీంతో క్షణికావేశంలో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులకు సమాచారం అందించడంతో పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

నిద్ర మాత్రలు మింగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నిద్ర మాత్రలు మింగిన వ్యక్తి మతి చెందినట్లు ఎస్ఐ కె.రామారావు బుధవారం తెలిపారు. మతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాలంగి గ్రామానికి చెందిన వి.శ్రీనివాసరాజు (45) అనారోగ్య కారణంగా తరచూ నిద్ర మాత్రలు వినియోగిస్తుంటాడు. మోతాదుకు మించి మాత్రలు మింగిన అతడు తణుకు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మతునికి భార్య, కుమార్తె ఉన్నారు. భార్య ప్రవలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా గంధోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

హజరత్ ఇమామ్ అలీ పుట్టినరోజును పురస్కరించుకొని గంధోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. 12వ వార్డులో గల ఆస్థానే అబ్బాసియా పీర్ల పంజా నుంచి గంధాన్ని ముమ్మిడివరం గేట్ పెద్ద మసీదు దగ్గర ఉన్న పీర్ల పంజా వరకు ఊరేగింపుగా తెచ్చారు. అనంతరం ఒడిశా నుంచి వచ్చిన మత గురువు మహ్మద్ హైదర్ అలీ పుట్టినరోజు విశిష్టతను వివరించారు. పంజా అధ్యక్షులు మహ్మద్ నిసార్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ మహ్మద్ కర్రార హుస్సేన్, అమీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి - మండపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పి.దేవిశ్రీప్రసాద్, కె.లలిత నన్నయ యూనివర్సిటీ తరుపున కబడ్డీ, హ్యాండ్ బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. వీటికి సంబంధించిన సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ టికెవి.శ్రీనివాసరావు, పీడీ ఎవి.వీరాంజనేయులు బుధవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కళాశాలకు, మండపేట పట్టణానికి పేరు తీసుకురావాలన్నారు.

వినియోగదారులకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి వార్డు పరిధిలో సచివాలయ సిబ్బంది వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రజలకు అవగాహన పెంచాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు భక్తమూర్తి సూర్యనారాయణ మూర్తి అన్నారు. బుధవారం స్థానిక అంకయ్యపేటలోని 18, 19, 20, 21 వార్డులకు సంబంధించిన వార్డు సచివాలయ ఉద్యోగులు వినియోగదారుల చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసినప్పుడు కల్తీ సరుకులు, కొలతలు, తూకాలు మోసానికి గురైనట్లు భావిస్తే జిల్లా వినియోగ దారుల కమిషన్ ద్వారా న్యాయం పొందవచ్చునన్నారు. ఈ సదస్సులో సచివాలయాల కార్యదర్శులు ఐ.బాలాజీ, జ్యోతి భవానీదేవి, వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం బాలాజీ రావు, సభ్యులు వేదుల శ్యామల, కేవీవీ లక్ష్మి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లో డాగ్‌స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక రైల్వే జంక్షన్లో గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్య కలాపాల నివారణకు గాను బుధవారం రైల్వే ఉన్నత అధికారులు, డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు చేపట్టారు. రైల్వే డిసి కుమార్ విశ్వజిత్, రైల్వే ఎసిపి విశాల్ గున్నీల ఉత్తర్వుల మేరకు రాజమండ్రి డిఎస్పి విఎస్ నాగేశ్వరరావు ఆదేశాలతో కాకినాడ ఇన్స్పెక్టర్ డి.రామారావు ఆధ్వర్యంలో ఈ తనిఖీలను సుమారు గంటకు పైబడి నిర్వహించారు. స్టేషన్లోని 1, 2, 3 ప్లాట్‌ఫామ్‌లతో పాటు పార్సిల్ కార్యాలయం, వాహనాల పార్కింగ్ ప్రాంతంలోనూ, అన్ని స్టేషన్ పరిసరాల్లోనూ, రైళ్లలో ప్రయాణికుల వద్ద డాగ్ స్క్వాడ్ సహాయంతో ఈ తనిఖీలను కొనసాగించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రామారావు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల కేంద్రంగా గంజాయి రవాణా జరుగుతున్నట్టు వస్తున్న సమాచారంపై రైల్వే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు అలాగే ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఈ తనిఖీల్లో అన్ని కోణాల్లోనూ పరిశీలనలు జరుపుతున్నట్టు చెప్పారు. కాగా ప్రయాణికులు ఎవరికైనా ఎవరి మీద అయినా అనుమానాలు వ్యక్తం అయితే స్థానిక స్టేషన్ మాస్టర్‌కు గాని, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులకు కానీ సమాచారం అందించాలని, అలా సమాచారం అందించిన ప్రయాణికుల వివరాలు ఆయన చెప్పారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతివారు భాగస్వాములై తమకు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో స్టేషన్ మేనేజర్ రమేష్, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ బి లోవ రాజు, పార్సిల్ కార్యాలయాధికారి ఎంఎస్ ఆర్ మూర్తి, కాకినాడ బీడీ టీం ఇన్చార్జ్ ఏబివిఎస్ఎన్ వర్మ, హెచ్‌సి విఎస్‌వి రామకృష్ణ, పిసి శ్రీనివాస్, డాగ్ ఇన్‌చార్జ్ అర్జున్, స్థానిక స్టేషన్ ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు చేస్తున్న డాగ్ స్క్వాడ్

ప్రశ్నించే తత్వంతో చైతన్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవటం ద్వారా మానసిక చైతన్యం పెంపొందు తుందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జె.సంతోషి అన్నారు. యువ చైతన్య సేవాసమితి, నెహ్రూ యువ కేంద్రం,జిల్లా క్రీడా మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సాగర్ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన యువజన శిక్షణా తరగతులు బుధవారం సాయంత్రంతో ముగిశాయి. వైసిఎస్ ఎస్ అధ్యక్షులు నల్లా లీలా వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని పెంచుకుని తమకు తెలియని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నెహ్రూ యువ కేంద్రం డివైఓ అమృతేశ్వర్ మాట్లాడుతూ శిక్షణా తరగతుల ద్వారా నేర్చుకున్న అంశాలపై నిరంతర ఆచరణాత్మకత ఉండాలన్నారు. వైపిడి పోకల మణిమాల మాట్లాడుతూ మూడవ రోజు స్థానిక ప్రభుత్వా సుపత్రిలో స్టాఫ్ నర్స్‌ల ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సా విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. సభలో కళాశాల కరస్పాండెంట్ పి శ్రీదేవి, కార్యదర్శి రాధా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో 'అఖిల్' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - కాకినాడ



ప్రసన్నను అభినందిస్తున్నసూర్యనారాయణ

స్థానిక భానుగుడి శాంతినగర్ అఖిల్ జూనియర్ కళాశాల విద్యార్థి కర్రి శివప్రసన్న రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి సాధించాడు. ఇటీవల కడపలో జరిగిన స్వాప్ హాకీ రాష్ట్రస్థాయి పోటీలలో కాకినాడ జిల్లాకు సంబంధించిన టీం ప్రథమ స్థానం సాధించిందని, ఆ టీంలో తమ కళాశాల విద్యార్థి పాలుపంచుకోవడం గర్వంగా ఉందని కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఎ.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శివప్రసన్నను సూర్య నారాయణ అభినందించారు.



మాజీ ఎంఎల్ఏ దాట్ల సుబ్బరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఘనంగా మాజీ ఎంఎల్ఏ దాట్ల పుట్టిన రోజు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఏ దాట్ల సుబ్బరాజు పుట్టినరోజు సందర్భంగా బుధవారం తాళ్ళరేవు మండలం ఇంజరం శివాలయంలో కవల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 18 రకాల పండ్ల రసాల తో అభిషేకాలు నిర్వహించారు. . ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు దాట్ల సుబ్బరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ధూళిపూడి వెంకటరమణ, వేగేశ్న భాస్కర రాజు, వుంగరాల వెంకటేశ్వరరావు, టేకుమూడి లక్ష్మణరావు, ఆకెళ్ళ నాగేశ్వరావు, కాట్రు వీరేశ్వరరావు, రేలంగి శ్రీకాంత్, భైరవమూర్తి, అప్పారావు, నాని, అంజి, మహేంద్ర, శ్రీనురాజు తదితరులు పాల్గొన్నారు.

అరటి నారతో అధికాదాయం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మహిళలు శిక్షణ తీసుకుని అరటినారతో అధికాదాయం పొందాలని తిరుమాలి గ్రామ సర్పంచ్ సూతి వీర కష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. తిరుమాలిలో క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మహిళలకు ఇస్తున్న వివిధ వస్తువుల తయారీపై శిక్షణ శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. నాబార్డ్ డీడీఎం డాక్టర్ వైఎస్ నాయుడు మాట్లాడుతూ అరటి నారతో వివిధ ఉత్పత్తులు తయారీపై మహిళలకు 15 రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అరటి ఉత్పత్తులతో కేకు, అరటి చిప్స్, అరటి పౌడర్ తయారీ, అరటి నారతో అల్లికలపై శిక్షణ ఇస్తారన్నారు. మండల కోఆప్షన్ సభ్యులు పసల నాగేశ్వరరావు, క్రియేటివ్ సంస్థ కార్యదర్శి మల్ల నాగేశ్వరరావు, డిఆర్‌డిఏ డిపిఎం పద్మావతి, ఎపిఎం సత్య ప్రసాద్, ట్రైనర్స్ మూర్తి, మంగతాయారు పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-గండేపల్లి

మురారిలో జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను జడ్‌పి సీఈవో ఎన్ వివి సత్యనారాయణ పరిశీలించారు. మురారిలో సుమారు 299 మంజూరు అయ్యాయని వాటిలో 105 పూర్తిగా అయ్యాయని మరో 102 గృహాల నిర్మాణం చేపట్టవలసి ఉందన్నారు. మండలం ఉన్న లేఔట్లకు సంబంధించి గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపిపి చలగల దొరబాబు గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఎంపిడిఓ రామన్, పంచాయతీ కార్యదర్శి పోతుల శిరీష, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిఎం అసభ్య ప్రవర్తన

-బాధితురాలి బంధువుల దేహశుద్ధి

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

యానిమేటర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఎపిఎంకు యానిమేటర్ బంధువులు దేహశుద్ధి చేశారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు. మండలంలో పొన్నాడ పంచాయతీ సీలంవారి పాలేనికి చెందిన యానిమేటర్ పట్ల ఎపిఎం మంగళవారం సాయంత్రం అసభ్యకరంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న ఆమె బంధువులు బుధవారం కొత్తపల్లి డ్వాక్రా సంఘ కార్యాలయం వద్దకు వచ్చిన ఎపిఎంను పట్టుకుని చితకొట్టారు. అతని ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. దీంతో ఎపిఎం అక్కడ నుంచి పరారైనట్లు స్థానికులు తెలిపారు. మహిళ సెల్ ఫోన్‌కి అసభ్యకరంగా మెసేజ్‌లు పెట్టడం, ఆఫీస్‌కి వస్తే సంతకాలు నేను పెడతాను, నువ్వు బాగున్నావు అని చెయ్యి పట్టుకోవడం వంటి చర్యలకు పాల్పడేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఎరువుల విక్రయంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పెద్దాపురం వ్యవసాయ సంచాలకులు ఎన్.దివ్య కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ఏలేశ్వరంలో ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎరువులు అధిక ధరలకు విక్రయించినా, నకిలీ, నాణ్యతలేని ఎరువులు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాళ్వా సాగుకు అవసరమైన ఎరువులు దుకాణదారులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేసిన రైతులకు విధిగా రసీదు ఇవ్వవలసిన బాధ్యత దుకాణదారులపై ఉందన్నారు. ఆయనవెంట మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి ఉన్నారు.

రామాయంలో ఎంఎల్ఏ పొన్నాడ పూజలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

పి.మల్లవరం పంచాయతీ పత్తిగొందిలో కుడుపూడి శివన్నారాయణ పునర్నిర్మిస్తున్న కోదండ రామాలయం పూజల్లో ఎంఎల్ఏ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త కుడుపూడి శివన్నారాయణ విలేకరులతో మాట్లాడారు. గురువారం ఉదయం 8: 51 గంటలకు విగ్రహ ప్రతిష్ట జరుగుతుందన్నారు. అనంతరం జరిగే అన్నదాన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సాయి కుటుంబానికి జ్యోతుల నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లిలో ఇటీవల మృతిచెందిన ఉప్పల పాటి సాయి కుటుంబాన్ని, ఆయన సోదరుడు ఉప్పలపాటి రాంబాబును, ఉప్పలపాటి గోపాల కృష్ణను మాజీ ఎంఎల్ఏ జ్యోతుల నెహ్రూ, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిసెట్టి భద్రం, తాళ్లూరు సీనియర్ నాయకులు పాలచర్ల సత్యనారాయణలు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆచూకీ తెలపండి

ప్రజాశక్తి - ఏలేశ్వరం



బంటుపల్లి దుర్గ

మండలంలోని యర్రవరం గ్రామానికి చెందిన బంటుపల్లి దుర్గ గత నెల 23వ తేదీన తన భార్యను తీసుకొస్తానని కిర్లంపూడి మండలం బూరుగుపూడి వెళ్లి కనిపించకుండా పోయాడని అతను ఆచూకీ తెలిస్తే వెంటనే తెలపాలని ఏలేశ్వరం ఎస్ఐ జి.సతీష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో యర్రవరానికి చెందిన బంటుపల్లి దుర్గ (26)కనిపించకుండా పోయాడని అతని భార్య ఫిర్యాదు చేసిందని తెలిపారు. దుర్గ 5 అడుగుల 5 అంగుళాలు ఉండి చామనచాయిలో ఉంటాడన్నారు. వివరాలు తెలిసినవారు ఏలేశ్వరం ఎస్ఐ 9440904835, ప్రత్తిపాడు సీఐ 9440796530 నంబర్లకు తెలియచేయాలని ఆయన కోరారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక పాత్రుల పెటలో నిర్వహిస్తున్న పేకాట నిర్వహిస్తున్నారని సమాచారంతో బుధవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుండి రూ.6,750 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ దుర్గ ప్రసాద్ తెలియజేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

'మలబార్' స్కాలర్‌షిప్‌నకు 46 మంది ఎంపిక

ప్రజాశక్తి - మండపేట



బాలిక విద్యను ప్రోత్సహించడానికి మలబార్ గోల్డ్ అందిస్తున్న స్కాలర్‌షిప్‌నకు స్థానిక శ్రీ వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 46 మంది విద్యార్థులు ఎంపికయ్యారని అధ్యాపకులు సువర్ణకుమార్ తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోనే అత్యధికంగా ఈ కళాశాల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.10 వేలను మలబార్ గోల్డ్ స్కాలర్‌గా అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ ప్రతినిధులకు అధ్యాపకులు గంగాధర్, ఇవి.సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మకర్తల మండలిలో స్థానం పట్ల హర్షం

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్రంలో దేవాదాయ శాఖలో ధర్మకర్తలుగా ప్రతిబోర్డులో నాయి బ్రాహ్మణులను నియమించేందుకు గవర్నర్ ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేయడం పట్ల నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. ధన్వంతరి నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు సుందరిపల్లి గోపాలకృష్ణ పిలుపు మేరకు మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి పెదపళ్ల సొసైటీ అధ్యక్షులు నెక్కంటి బుజ్జి, ఎపిపి నామాల శ్రీను ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. బిసి వర్గానికి అవకాశం ఇవ్వడం హర్షణీయమన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అందరి సహకారంతోనే డ్రగ్స్ రహిత సమాజం

ప్రజాశక్తి - ఆలమూరు

అందరి సహకారంతోనే డ్రగ్స్ రహిత సమాజ స్థాపన సాధ్యమని ఎస్ఇబి సిఐ కె.శ్రీధర్, ఎస్ఐ రాంబాబు, డిటి జానకిరాఘవ అన్నారు. మత్తు పదార్థాల నివారణపై మండల రెవెన్యూ కార్యాలయం వద్ద గోడ పత్రికను వారు ఆవిష్కరించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. అలాగే సారా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి రమాయమ్మ, విఆర్‌ఓ కుమార్, ఎక్సైజ్ అధికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.